నడికూడ: కేక్‌కట్ చేస్తున్న నాయకులు

ఘనంగా ఎమ్మెల్సీ 'సిరికొండ' పుట్టినరోజు వేడుకలు

శాయంపేట, అక్టోబర్ 13 : ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం శాయంపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ వద్ద కేక్‌కట్ చేసి, పంచిపెట్టారు. పటాకులు పేల్చి సంబురాలు నిర్వహించారు. తొలి స్పీకర్‌గా సిరికొండ చేసిన సేవలు మరువలేనవని నాయకులు గుర్తు చేసుకున్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మధుసూదనాచారి కృషి చేశారని ఆయన ఎల్లప్పుడు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రవీందర్, పీఏసీఎస్ డైరక్టర్ రమేశ్, నాయకులు నిమ్మల మహేందర్, సమ్మిరెడ్డి, గణేశ్, విజయ్, సిరికొండ యువసేన జిల్లా నాయకులు మారపల్లి సుమన్, బేరుగు రాకేశ్, కొత్తగట్టు సాయి, కే సందీప్, పృథ్వీరాజ్, సందీప్, రాజు, అశోక్ పాల్గొన్నారు.

నడికూడలో..

నడికూడ: మండలంలోని నార్లాపూర్ గ్రామంలో సర్పంచ్ శనిగరపు నీల సమ్మయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మచ్చ రవీందర్, ఉప సర్పంచ్ కొమురవెల్లి సదానందం, ఓరుగంటి రమేశ్, భైరగోని శ్రీధర్, నారగోని సాంబయ్య, పిల్లల తిరుపతి, చేరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

దామెర, అక్టోబర్ 13 : పంట రుణాల కోసం అర్హులైన రైతులు ఈ నెల 16వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని పెద్దాపురం పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు అన్నారు. శుక్రవారం ఊరుగొండలోని పీఏసీఎస్ కార్యాలయంలో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులతో ఆయన మాట్లాడారు. పట్టాదార్ పాసుపుస్తకం ఉన్న రైతులు రుణంకోసం దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి, అర్హులైనవారికి ఇస్తామని తెలిపారు. అలాగే పీఏసీఎస్‌లో రైతులకోసం యూరియా అందుబాటులో ఉందని, ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి : ఎంపీడీవో

పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శికి సూచనలిస్తున్న ఎంపీడీవో

గీసుగొండ, అక్టోబర్ 13 : ఎన్నికల నిబంధనలు పాటించాలని ఎంపీడీవో వీరేశం సూచించారు. మండలంలోని నందనాయక్‌తండా గ్రామాల్లో శుక్రవారం అయన పర్యటించి, గ్రామస్థాయి అధికారులకు సూచనలు చేశారు. గ్రామాల్లో వాల్ రైటింగ్ తొలగించాలని, పార్టీల పేర్లతో ఎవరూ జెండాలు కట్టవద్దని సూచించారు. ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేయాలన్నారు. కార్యదర్శులు నిత్యం గ్రామాల్లో పర్యటించాలని సూచించా రు. ఎన్నికల వేళ అధికారులు అప్రమత్తంగా ఉండలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో చంద్రకాంత్ పాల్గొన్నారు.

'న్యూస్ పేపర్ ఏజెంట్లకు బీమా సౌకర్యం కల్పించాలి'

నయీంనగర్, అక్టోబర్ 13: న్యూస్ పేపర్ ఏజెంట్లకు బీమా సౌకర్యం కల్పించాలని కోరుతూ న్యూస్ పేపర్ ఏజెంట్ పరపతి సంఘం సభ్యులు శుక్రవారం చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను కోరారు. ఈ మేరకు ఆయనకు ఏజెంట్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కరోనా కాలంలో సైతం ఇంటింటికీ తిరిగి పత్రికలు పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. డిస్ట్రిబ్యూటర్స్ కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, డిస్ట్రిబ్యూటర్ కో-ఆపరేటీవ్ సొసైటీలు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేసి పత్రికా పంపిణీదారులకు రుణాలు ఇప్పించాలని కోరారు. నగరంలో సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి యూత్ ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేపట్టాలన్నారు. కేంద్రం కల్పిస్తున్న స్ట్రీట్ వెండర్ స్కీమ్ ద్వారా వడ్డీ లేకుండా రుణాలను ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఉప్పు రాజేందర్, ఉపాధ్యక్షుడు గూడూరు వేణుగోపాల్, బోడ ప్రసాద్, ప్రధాన కార్యదరిశ కుడికాల ప్రసాద్, కోశాధికారి యావశెట్టి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

స్కూళ్లలో పిల్లల సంఖ్య పెంచాలి

మాట్లాడుతున్న సీడీపీవో భాగ్యలక్ష్మి

సీడీపీవో భాగ్యలక్ష్మి

శాయంపేట, అక్టోబర్ 13 : అంగన్‌వాడీ కేంద్రాల్లోని ప్రీ స్కూళ్లలో పిల్లల సంఖ్యను పెంచేందుకు ఆయాలు కృషి చేయాలని పరకాల ఐసీడీఎస్ సీడీపీవో భాగ్యలక్ష్మి సూచించారు. మండలంలోని పత్తిపాక సెక్టార్ పరిధిలోని ప్రగతిసింగారం గ్రామంలో పత్తిపాక సెక్టార్ ఆయాలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీవో మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆయాలు తెరిచి ఉంచాలని పేర్కొన్నారు. విధులు సక్రమంగా నిర్వర్తించని ఆయాలపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆయాలతో బతుకమ్మ సంబురాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ మంజుల, అంగన్‌వాడీ టీచర్లు పద్మజ, శ్రీలత, ఆయాలు పాల్గొన్నారు.

15 నుంచి దేవీ నవరాత్రి ఉత్సవాలు

పరకాల, అక్టోబర్ 13 : పట్టణంలోని శ్రీ భవానీ కుంకుమేశ్వర ఆలయంలో ఈ నెల 15 నుంచి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు ఆలయ ఆవరణలో దేవి నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 24వరకు ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగభూషణ శర్మ, ఈవో వెంకటయ్య, ఆలయ ధర్మకర్తలు రఘుపతి, శ్రీధర్, సుజాతారాజు పాల్గొన్నారు.

కర పత్రాన్ని ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వర్లు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

పరకాల, అక్టోబర్ 13 : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా సాధికారత విభాగం ఇన్‌చార్జి ఎల్ ఇందిరాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో అధ్యాపకులు, విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడిపాడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు చిహ్నం బతుకమ్మ పండుగ అని, ప్రపంచంలోనే పూలనే దేవుడిగా ఆరాధించి, పూల పండుగ బతుకమ్మ అన్నారు. తొమ్మిది రోజుల పాటు మహిళలు సంక్షషంగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పండుగన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జీ ఓదెలు, అధ్యాపకులు అరుణ, రాజయ్య, అశోక్ మోరె, రవికుమార్, అనిల్‌కుమార్, సుస్మిత, సుభాషిణి, కుమారస్వామి, సంజయ్, స్వప్న, రఫి, రాజు, రాజశ్రీ, అధ్యాపకేతరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడుతున్న అధ్యాపకులు, విద్యార్థులు

అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే గండ్ర గెలుపు ఖాయం

సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి

శాయంపేట, అక్టోబర్ 13 : భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి, ప్రజలకు అందుబాటులో ఉంటూ పిలిస్తే పలికే అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మరోసారి గెలుపు ఖాయమని మండలంలోని పత్తిపాక గ్రామ సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పత్తిపాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లారు. ఎమ్మెల్యే గండ్ర, వరంగల్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి సీఎం కేసీఆర్ సహకారంతో శాయంపేట మండలాన్ని ప్రగతిపథంలో నడిపించారన్నారు. రోడ్లను అభివృద్ధి చేసి రవాణాను మెరుగు పర్చారన్నారు. పత్తిపాక నుంచి శాయంపేట, మాందారిపేట వరకు రోడ్లు అద్భుతంగా మారాయని ప్రజలు గమనించాలన్నారు. మళ్లీ బీఆర్ఎస్ వచ్చిన తర్వాత అభివృద్ధి ఇంకా పరుగులు పెడుతుందని ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. కారు గుర్తుకు ఓటేసి గండ్ర వెంకటరమణారెడ్డికి మద్దుతు తెలపాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పసుల ప్రవీణ్, పీఏసీఎస్ డైరక్టర్ ప్రకాశ్, బండా నారాయణరెడ్డి, కిరణ్, రజిత, గజ్జి ఐలయ్య తదితరులున్నారు.

మాట్లాడుతున్న సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి

కేంద్రానికి తగిన బుద్ధిచెప్పాలి

కురవి, అక్టోబర్ 13: ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి వ్యవసాయ కార్మికులకు అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన రీతిలో బుద్ధిచెప్పాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్నలు అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం రెండో మండల మహాసభ శుక్రవారం తురక రమేశ్ అధ్యక్షతన జరిగింది. మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా కన్నె వెంకన్న, అధ్యక్షుడిగా బస్వ కొంరయ్య, ప్రధాన కార్యదర్శిగా బత్తుల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా అప్పాల వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో పలు తీర్మానాలు చేశారు. సీపీఐ మండల కార్యదర్శి కర్నం రాజన్న, పోగుల శ్రీనివాస్‌గౌడ్, బుర్ర సమ్మయ్య, దూదికట్ల సారయ్య, నిలుగొండ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

అధిక సాంద్రతలో సాగుతో ఎక్కువ దిగుబడి

నెల్లికుదురు, అక్టోబర్ 13: అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుతో ఎక్కువ దిగుబడిని పొందవచ్చని కేవీకే మల్యాల ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మాలతి అన్నారు. మండలంలోని ఆలేరు రైతు వేదికలో శుక్రవారం రైతులకు అధిక సాంద్రతలో పత్తి సాగుపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ అధిక సాంద్రత విధానంలో సాలు సాలుకు మధ్య దూరం రెండున్నర అడుగులు ఉండాలని, మొక్క, మొక్కకు మధ్య ముప్పావు ఫీటు నుంచి ఫీట్ దూరం ఉండాలని సూచించారు. సాధారణ పద్ధతిలో ఎకరానికి 8వేల నుంచి 10వేల మొక్కలు వేస్తే ఈ పద్ధతిలో ఎకరానికి 16 నుంచి 20వేల మొక్కలు వేయవచ్చునని వివరించారు. ఉద్యానశాఖ అధికారి పామాయిల్ సాగుపై అవగాహన కల్పించారు. ఇన్‌చార్జి జిల్లా వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ, మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డి, శాస్త్రవేత్తలు కిశోర్‌బాబు, ఏఈవోలు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న
కేవీకే మల్యాల ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మాలతి